
బీచుపల్లిక్షేత్రంలోని సరస్వతీ ఆలయం

# సరస్వతీ నమస్తుభ్యం

## నేడే వసంత పంచమి

- పూజలందుకోనున్న సరస్వతీదేవి
- అక్షరాభ్యాసానికి ఏర్పాట్లు
- ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు

### పంచమి విశిష్టత..

సరస్వతీదేవీని మాఘపంచమి నాడు శ్రీపంచమి పేరిట విశేషంగా ఆరాధిస్తారు.సర్వ విద్యలకు ఆధారం వాగ్దేవి దేవి చిన్నా పెద్ద తేడా లేకుండా పుస్తకాలు,బలపాలు,పెన్నులు అమ్మవారి వద్ద పెట్టి అమ్మను కొలుస్తారు. అమ్మవారిసమక్షంలో చిన్నారులకుఅక్షరాభ్యాసం చేయిస్తారు. సంగీత సాహిత్యాలకుసరస్వతీదేవీనే మూలం.

### అమ్మవారి ప్రత్యేకత..

సరస్వతీదేవిచేతిలో ఉన్న చిలుక గురువు చెప్పిన దానిని రెండు సార్లు మననం చేస్తూ ఉండమని సూచిస్తుందని, అక్షరమాల గ్రహించిన విషయాలనుపలుమార్లుస్మరించుకోవాలని సూచిస్తుందని, గ్రంథం- విన్నదానికంటేమరికొంతసమాచారాన్నిగ్రంథాల ద్వారా తెలుసుకోవాని సూచిస్తుందని, అలాగేఅమ్మవారిచేతిలోని వీణ నిరంతరం వాద్యధ్వనినిచేస్తూఉన్నట్లయితే ఆ సంగీతం విన్న వ్యక్తికికరతాలామలకంఅవుతుందని పండితులు అమ్మవారివిశిష్టతనువివరిస్తున్నారు.

### పంచమితో ప్రకృతి కదలిక..

త్రిమూర్తుల్లో ఒకరైన బ్రహ్మ సృష్టి కార్యక్రమాన్ని పూర్తి చేశాక చరాచర జీవరాశి సమస్తం యావత్తు నిశ్శబ్దంగా ఉంది. ఆయా జీవ జాతులకు సంబంధించిన సహజమైన శబ్ధాలున్నప్పటికీ భాషాప్రయుక్త, భావ ప్రకటన శబ్దం మాత్రం లేదు. శబ్ధానికి అర్థం ఉండాలన్న బ్రహ్మ తలంపు మేరకు తన ఊహల్లో మెదిలిన సరస్వతీ ఆవిర్భావానికి శ్రీకారం చుట్టారు. తన కమండలంలోని మంత్రజలాన్ని ప్రకృతిపై చల్లుతాడు. దీంతో వీణాధారి సరస్వతీదేవి జన్మిస్తుంది. వీణానాదంతో చెట్లకు చిగురు తొడిగి ప్రకృతికి కొత్త సొగబులు అద్దుకుంటుంది. ఈ విషయాన్ని సూచిస్తూ వసంత పంచమి వేడుకలు నిర్వహించుకుంటారు. వసంత పంచమి నాడు అమ్మ జన్మించినందుకు గానూ శ్రీ పంచమిగా జరుపుకొంటున్నట్లు పురాణాలు చెబుతున్నాయి.





గద్వాలటౌన్, ఫిబ్రవరి 13 : గీర్వాణిగా.. వాగ్దేవీ గా... విధివల్లభగా.. బ్రాహ్మణిగా.. వాక్కుకు, బుద్ధికి విజ్ఞానానికి, వివేకానికి కళలకు అధినేత్రి.. అక్షరాలకు ఆదిదేవతా.. సకల విద్యలరాణి జ్ఞానప్రదాయిని.. కళల కాణాచి, విజ్ఞాన వీక్షి సరస్వతీగా.. భారతీగా అమ్మ సాధించిన కీర్తి అనితర సాధ్యం.. అమ్మ మహిమాన్వితాన్ని.. విశిష్టతను రుగ్వేదం, బ్రహ్మ వైవర్త పురాణం, దేవీ భాగవతం, పద్మాపురాణాలు వేనోళ్ల పొగిడాయి.. కీర్తించాయి.. అందుకే సరస్వతీదేవిని దర్శించుకున్నంతనే సకల విద్యలు సిద్ధిస్తాయన్నది హిందువుల నమ్మకం.. అంతటి మహిమానిత్వం గల సరస్వతీదేవి పుట్టిన రోజు మాఘశుద్ధ పంచమి.. ఈ పంచమినే శ్రీపంచమిగా జరుపుకోవడం ఆనవాయితీ. అందుకు గానూ జిల్లాలోని సరస్వతీ ఆలయాలు, పీఠాలు ముస్తాబయ్యాయి. హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే శుభదినాల్లో వసంత పంచమి ఒకటి. వసంత పంచమినే శ్రీపంచమి అని కూడా అంటారు. ఎందుకంటే వసంత పంచమినాడే శారదాంబ జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. వసంత పంచమిని యావత్తు భారతదేశం విశేషంగా జరుపుకొంటుంది.

**బాసర తరువాత గద్వాల జిల్లాలో..**

జోగుళాంబ గద్వాల జిల్లాలోని కృష్ణానది తీరాన జాతీయ రహదారి పక్కన ఉన్న బీచుపల్లి క్షేత్రంలో ఉన్న సరస్వతీ ఆలయంలో అక్షర శ్రీకారం చుట్టడానికి జిల్లా నలుమూలల నుంచి అధికసంఖ్యలో భక్తులు రానున్నారు. అదిలాబాద్ జిల్లాలోని బాసర తర్వాత గద్వాల జిల్లాలోనే సరస్వతీ ఆలయం ఉండడం, జాతీయ రహదారి పక్కన ఆలయం ఉండడంతో బీచుపల్లికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నది. బాసరకు వెళ్లలేని వారు ఎంతో మంది బీచుపల్లిలోని సరస్వతీ ఆలయంలోనే తమ పిల్లల అక్షరాభ్యాసానికి శ్రీకారం చుడుతున్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని బీచుపల్లిలోని శ్రీహయగ్రీవ సరస్వతీ ఆలయంతోపాటు జిల్లాలోని ప్రధాన ఆలయాలన్నీ పంచమి వేడుకలు జరుపుకునేందుకు అన్ని హంగుల్లో ముస్తాబవుతున్నాయి. అమ్మవారు పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు అనేక మంది భక్తులు ఆలయాలకు, మందిరాలకు తరలిరానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయా ఆలయాల అర్చకులు, నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే సరస్వతీ పీఠాలు, పాఠశాలల్లో శ్రీపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## జేఈఈ ఫలితాల్లో 'ప్రతిభ' విజయ దుందుభి


విద్యార్థులనుఅభినందిస్తున్న కళాశాలడైరెక్టర్లు, కళాశాల బృందం

పాలమూరు, ఫిబ్రవరి 13 : జేఈఈ ఫలితాల్లో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. మొదటి విడుత ఫలితాల్లో ప్రతిభ కళాశాల విద్యార్థులు ఏ కార్తీక్‌సాగర్ 99.83, ఏ గణేశ్ 98.63, బీ అనిరుధ్‌గౌడ్ 98.22, వీ సాయిఈశ్వర్ 96.20, ఎం ఉమేశ్‌చంద్ర 95.05, కే మౌనిక 94.78, ఆర్ సాయిప్రభాస్ 94.65, ఎం శ్రీవల్లి 94.47, నాగసాయిచేతన్ 93.97, జీ ఐశ్వర్య 93.34, ఎం నమిత 93.04, కే అనిల్‌నాయక్ 92.97, జీ పర్ణిక 92.92, జీ శ్రీకాంత్ 92.39, ఆర్ నవ్యశ్రీ 92.21 పర్సంటైల్ సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు.

ఈ ఫలితాల్లో 90 పర్సంటైల్‌లో 32 మంది విద్యార్థులు, 80-90 పర్సంటైల్ మధ్యలో 45మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మొత్తంగా జేఈఈ అడ్వాన్స్‌కు 215 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిని మంగళవారం కళాశాల డైరెక్టర్స్ కే మంజులాదేవి, లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.




## జేఈఈ ఫలితాల్లో 'రిషి' జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ చంద్రకళావెంకటేశ్, డీఐఈవో శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఫిబ్రవరి 13 : జేఈఈ ఫలితాల్లో రిషి కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాల్లో ఉత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్‌సుమన్ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం కళాశాల డైరెక్టర్ చంద్రకళావెంకట్, అడ్వైజర్ వెంకటయ్య, డీన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ జేఈఈలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ సాధించి జిల్లా పేరును పతాక స్థాయిలో నిలబెట్టడం గర్వంగా ఉందన్నారు. ఈ ఫలితాల్లో రిషి కళాశాల విద్యార్థులు జి.సాకేత్‌సింగ్ 99.60 పర్సంటైల్, వై.వినయ్‌రెడ్డి 98.67, కె.వంశీచంద్ర 97.54 తోపాటు 16 మంది అత్యుత్తమ పర్సంటైల్ సాధించినట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వారు అభినందించారు.

## జేఈఈ మెయిన్స్‌లో 'వాగ్దేవి' ప్రభంజనం


విద్యార్థులనుఅభినందిస్తున్న కళాశాలకరస్పాండెంట్‌వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు

పాలమూరు, ఫిబ్రవరి 13 : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జనవరి 24నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో అన్విత 99.13 పర్సంటైల్, కీర్తన 95.92 పర్సంటైల్ సాధించారు. వీరితోపాటు ఐశ్వర్య, కస్తూరి, సాయి భరత్, రాధిక, అన్వితతోపాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్‌కు ఎంపికయ్యారు. మంగళవారం వీరిని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్‌తో పాటు జేఈఈ జాతీయ స్థాయి పరీక్షలో కూడా రాణించడం ఆనందంగా ఉందన్నారు. ఇదే విధంగా కష్టపడి ఏప్రిల్‌లో జరిగే రెండో విడుత పరీక్షల్లోనూ అత్యుత్తమ పర్సంటైల్ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఐఐటీ, నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావనీరెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకుడు రాఘవేంద్రరావు, ఎంసెట్ ఇన్‌చార్జి షాకీర్, యాకూబ్, గోవిందరాజులు, కేశవులు, రాంరెడ్డి, భరత్ పాల్గొన్నారు.

## కల్యాణం.. కమనీయం

జడ్చర్ల, ఫిబ్రవరి 13 : జడ్చర్ల మండలంలోని గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణం కనుల పండువలా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవానికి గ్రామ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా 100మందికిపైగా దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ముందుగా స్వామివారికి ఎదురుకోళ్లు నిర్వహించారు. అనంతరం లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జడ్చర్ల చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని తిలకించి తరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దీప్తిరెడ్డి, మాజీ కమిటీ మార్కెట్ చైర్మన్లు గోవర్ధన్‌రెడ్డి, శోభాగోవర్ధన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు విశ్వం, శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మలింగం, యాదగిరి, మాజీ సర్పంచులు అనంతరెడ్డి, గోపాల్‌యాదవ్, చంద్రకళగోపాల్, మాజీ వైస్ ఎంపీపీ రాములుతదితరులు పాల్గొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు




